
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com


18 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

సోమవారం 11 నవంబరు 2024


# శరవేగంగా ... ధాన్యం కొనుగోళ్లు



- ఇప్పటివరకు.18వేల700 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- రైతులకు 48 గంటల్లోపు బిల్లుల చెల్లింపులు

: మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడి

మిగతా 8లో

## నూతన బ్యాంక్‌ని ప్రారంభించిన

ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



మిగతా 4లో

## తప్పిదాలకు తావు లేకుండా సమగ్ర సర్వేలో

### వివరాలు నమోదు చేయాలి



- సర్వేకు ప్రజలు సహకరించాలి. - రెండవరోజు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పరిశీలించిన కలెక్టర్. - పుల్కల్ మండలం గొంగ్లూర్ లో పోలింగ్ బూత్, సమగ్ర సర్వే పరిశీలన. - పుల్కల్ లో ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ. - పంట సాగు వివరాలు సక్రమంగా నమోదు చేయని వ్యవసాయ అధికారులపై చర్యలు తప్పవు.

**: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**

మిగతా 4లో

## జాతీయస్థాయి రోయింగ్ క్రీడల్లో రెండు వరుస పథకాలు సాధించిన అశ్వథామ



మిగతా 4లో

## మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం : జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య



మిగతా 4లో

## వైద్యం వికటించి వివాహిత మృతి



మిగతా 8లో

# బాల్యవివాహాలను నిర్మూలిద్దాం బాలల బంగారు భవిషత్తును కాపాడుదాం

## జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింహులు

బాల్యవివాహాలను నిర్మూలద్దాం బాలల బంగారు భవిషత్తును కాపాడుదాం అని జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింహులు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్యవివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను అందరికీ అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేసి బాల్య వివాహాలు నిర్మూలించాలని మన దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తయినప్పటికీ ఇంకా బాలవివాహాలు జరగడం చాలా బాధాకరమని బాల్యవివాహాల వల్ల అమ్మాయి, అబ్బాయి జీవితాలు నాశనం అవుతున్నాయని, యువజన సంఘాలు స్వచ్ఛంద సంస్థలు సంబంధిత అధికారులు బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి తల్లిదండ్రులకు పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకి వివాహం చేస్తే పెళ్లి కుమారునికి వారి తల్లిదండ్రులకు పెళ్లిలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసింది. మైనర్ బాలికను వివాహం చేసుకొని తనతో సంసారం చేసిన భర్తకు ఫోక్స్ చట్టం కింద పది సంవత్సరాలు జైలు శిక్ష పడే అవకాశం ఉంటుందని చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుకునే వయసులోనే వివాహం



చేసి చిన్నారుల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారని రాష్ట్ర ప్రభుత్వం బాల్యవివాహాలను అడ్డుకట్ట వేసేందుకు అనేక కార్యక్రమాలను చేపడుతుందని ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు ఎవరి దృష్టికి వచ్చిన హెల్ప్ లైన్ నెంబర్ ల ద్వారా వెంటనే సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలని తెలిపారు. బాల్య వివాహం నేరం చట్టం ప్రకారం శిక్షార్హులు, బాల్య వివాహం చేసిన.. చేసుకున్న.. ప్రోత్సహించిన రెండేళ్ల జైలు లక్ష రూపాయల జరిమానా అనే నినాదాలతో తల్లిదండ్రుల్లో విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని బాల్యవివాహాలు చట్టవిరుదమని పిలునిచ్చారు.

# బి ర్ ఎస్ రైతు సభలో చేసిన వ్యాఖ్యలకు ఖండించిన కాంగ్రెస్ నాయకులు

## కల్హారం కాంగ్రెస్  మండల అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్

కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలం లో నిన్న జరిగిన కుల్చారం మండల కేంద్రంలో రైతు గర్జన ధర్నాలో మాజీ మంత్రి హరీష్ రావు స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి లు సి ఎం రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగుల గారి మల్లేష్ గౌడ్ తెలిపారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం లో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర స్వపరిపాలన లో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఎంత మందికి కల్పించారని ప్రశ్నించారు. నిధులు నీళ్లు నియమాకాలపై మొదలైన ఉద్యమాన్ని తన స్వప్రయోజనాల కోసం అమాయకమైన తెలంగాణ ప్రజలను ఉద్యమం లో ఉసిగొల్పి వారి బలిదానాలపై పునాదులు వేసుకొని 9 ఏళ్ళు రాజ్యమేలిన మీరు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాట్లాడే నైతిక హక్కు మీకు లేదని ఆరోపించారు. ఏనాడు నిధుల, నిరుద్యోగుల తెలంగాణ పునర్నిర్మాణం కోసం గాని ఆలోచించకుండా తన కుటుంబ భోగభాగ్యాల కోసం పదవుల కోసం ఆరాటపడ్డ చరిత్ర మీ బీఆర్ఎస్ చరిత్ర మీరా మా ప్రభుత్వం పై బురద చల్లేది. తెలంగాణ తల్లి సోనియమ్మ తెలంగాణ ఇవ్వకుంటే ఈరోజు ఇప్పటివరకు అనుభవించిన మీ పదవులు గాని హోదాలు గాని ఆస్తులు గాని ఎక్కడివని నేను ప్రశ్నిస్తున్నా. ఖబర్దార్ హరీష్ రావు జిల్లా ఇంచార్జి మంత్రి గా ఉండి నర్సాపూర్ అసెంబ్లీ కి ఒరగా బెట్టిందేమిలేదని విమర్శించారు. నీ ముసలి కన్నీరుకి ఏ రైతు గాని ఏ నిరుద్యోగు గాని ఏ తెలంగాణ మేధావులు కానీ తెలంగాణ అభిమానులు కానీ ఎప్పుడూ కూడా నమ్మరని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మీ కేసీఆర్ నాయకత్వాన్ని నమ్ముకుని మిమ్మల్ని గెలిపించిన తొమ్మిదేళ్లు అధికారమిచ్చిన ప్రజలకు మీరు ఏం చేసావని మేము అడుగుతున్నాం. ఇదే కేసిఆర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో చిన్న ఘనపుర్ ఆయకట్టు కు 100 కోట్లు వెచ్చించి తెలంగాణ లోనే ప్రసిద్ధిగాంచిన ఏడుపాయల వనదుర్గా మాతకు వంద కోట్ల నిధులు ఇస్తామని చెప్పిన అ వంద కోట్ల రూపాయలు ఏమైయ్యాయని అడుగుతూన్నాం. అట్టి నిధులు ఎక్కడ ఖర్చు పెట్టారో చెప్పవలసిందిగా కోరుతున్నాం. మీరు కొల్చారం వచ్చి ఉన్నయి లేనట్లు లేనిది ఉన్నట్లు ఎన్నో కట్టు కథలు అల్లి ప్రజలను మభ్యపెట్టడానికి ఎన్నో మాయమాటలు చెప్పి మీ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఒకటి మాత్రం గుర్తు పెట్టుకో ఇప్పుడున్న స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ మంత్రి హోదాలో కొల్చారం మండలంలో తెలంగాణ ఉద్యమం సమయంలో ఎక్కడికక్కడ పోలీసులను అడ్డు పెట్టి ఉద్యమ నాయకులను ఉ ద్యమం చేసే ప్రజలను ఉద్యోగులను అరెస్టు చేసి నిర్బంధం పెట్టి రచ్చబండ కార్యక్రమం నిర్వహించిన సంగతి మీకు గుర్తు లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే సునీత లక్ష్మారెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ నుంచి మూడుసార్లు ఎమ్మెల్యే మంత్రి హోదాలో ఉండి. స్థానికంగా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ఉద్యమ నాయకులను తాలూకా నాయకులను అందరినీ పక్కనపెట్టి మీ ప్రజల కోసమే అంటూ అభివృద్ధి కోసం మాయ మాటలు చెప్పి పార్టీ మారి టిఆర్ఎస్ పార్టీలో చేరి ఈరోజు ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకొని ఎమ్మెల్యే అయి ముందుగా ఉన్న ఉద్యమ నాయకులను విస్మరించడం ఎంత వరకు సబబని నేను మిమ్మల్ని అడుగుతున్నాను. మలిదశ ఉద్యమంలో కొల్చారం మండలంలో ఎంతో మంది మేధావులు నాయకులు ఉద్యోగస్తులు ఉద్యమంలో పాల్గొన్నారు. అలాంటి వ్యక్తులు మీ ఈరోజు చేపట్టిన రైతు దీక్షలో ధర్నాలు



ఉన్నారని మిమ్ములను అడుగుతున్నా. మీ 10 ఏళ్ల అధికారంలో ఉండి కొల్చారం మండలానికి ఒరగబెట్టిందేం లేదు ఒక డబుల్ బెడ్ రూమ్ ఇచ్చింది లేదు ఒక దళితునికి దళిత బంద్ ఇచ్చింది లేదు మండల కేంద్రానికి అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధి పరిచింది కూడా లేదు. దయచేసి మీ కళ్ళబోతుల్ని మాటలు మాట్లాడడం మానేసుకొని. కొల్చారం అభివృద్ధికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే గారికి సూచన చేయడం జరుగుతుంది. అధికారంలో ఉన్న లేకున్నా ఒకే నినాదం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుంది. ఈరోజు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కొల్చారం మండలం పై ప్రత్యేక దృష్టిసారించి గడిచిన ఎనిమిది నెలల కాలంలో స్థానిక నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మరియు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కొండా సురేఖ గారి ఆధ్వర్యంలో రెండు కోట్ల రూపాయల వరకులను కూడా నిధులు తెచ్చి పలు గ్రామాల్లో అభివృద్ధికి సహకరించింది కాంగ్రెస్ పార్టీ. కొంతమంది స్థానిక నాయకులు కనీసం వాళ్ళు గ్రామాల్లో వార్డ్ మెంబర్ స్థాయి కూడా గానులు ఈరోజు మా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిపై లేనిపోని ఆరోపణ చేయడం జరుగుతుంది. వారికి ఒకటే సూచన చేస్తున్న దమ్ము ధైర్యం ఉంటే మీరు మీ గ్రామాలలో మీ స్థానిక నాయకత్వాన్ని బలపరుచుకావాలని. ముఖ్యమంత్రి స్థాయిపై విమర్శలు చేసే నైతే మీకు లేదు. లేనిపోని ఆరోపణ చేసి ఉన్నది లేనట్లు నేను ఉన్నట్టుంటే కాంగ్రెస్ పార్టీ ఊరుకోదని. గౌరవ ముఖ్యమంత్రి గారు గడిచిన 8 నెలల కాలంలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలుపరచి దిశగా ముందుకు సాగుతున్న తరుణంలో గ్యారెంటీ లపై ప్రజలకు అబద్దాలు చెప్పడం మీకు న్యాయం కాదని తెలియజేస్తూ. గత తొమ్మిదేళ్ల అధికారంలో కాలంలోవుంది మీరు రెండుసార్లు రుణమాఫీని గద్దినెక్కారు డబుల్ బెడ్ రూమ్ అని గదే నెక్కారు. నర్సాపూర్ నియోజకవర్గంలో నైనా కొల్చారం మండలం లోనైనా ఎక్కడైనా డబుల్ డబుల్ బెడ్ రూమ్. ఇచ్చినట్టు మరొక రైతుకు 100% రుణమాఫీ చేసినట్టు నిరూపిస్తారా మీరు. ఈరోజు స్థానిక ఎమ్మెల్యే గారికి ఒకటే సూచన చేయదలుచుకున్నాము గతంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా మంత్రి హోదాలో పనిచేసి ఈరోజు నిజమైన తెలంగాణ ఉద్యమ నాయకులను బొందపెట్టి వాళ్ళ సమాధులపై కుర్చీ వేసుకొని కూర్చుని ఈరోజు కొల్చారం మండల కాంగ్రెస్ కేంద్రంలో మీ మాయ మాటలు మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై దుష్ప్రచారం చేస్తున్నారు దీన్ని నరసాపూర్ నియోజక ప్రజలకు గమనిస్తూనే ఉన్నారు ఎందుకంటే మీ రాజకీయ భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీ అలాంటి కన్నతల్లి పార్టీని విమర్శిస్తున్నారు .అది మీ అనుభవానికే వదిలేస్తున్నాం..

# సర్వే తీరును పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే జోరుగా కొనసాగుతోంది. శనివారం మున్సిపల్ కమిషనర్ మంగతాయారు వైయస్సార్ కాలనీలో చేపడుతున్న సర్వే ప్రక్రియను పరిశీలించారు. వివరాల సేకరణపై ఎన్యుమరేటర్లను అడిగి ఆరా తీశారు. ప్రతి ఒక్కరూ ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేసేందుకు ఎన్యుమరేటర్లకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నిర్మలారెడ్డి, ఎన్యుమరేటర్లు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# వీరభద్రుడి ఆలయంలో 15న లక్ష దీపోత్సవం



గుమ్మడిదల మేజర్ న్యూస్:గుమ్మడిదల మండలం వీరన్న గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో కార్తీక దీపోత్సవ కార్యక్రమాలను ఈ నెల 15వ తేదీ పౌర్ణమిని పురస్కరించుకొని సాయంత్రం ఐదు గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ పాలకమండలి సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్తీకమాసాన్ని పురస్కరించుకొని తులసి కళ్యాణం తో పాటు లక్ష దీపోత్సవాన్ని నిర్వహించనున్న సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.

# ప్రత్యేక ఓటరు నమోదు ప్రక్రియ పరిశీలించిన తహసిల్దార్




గుమ్మడిదల మేజర్ న్యూస్:ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ప్రక్రియను తాసిల్దార్ గంగాభవాని పర్యవేక్షించారు. శనివారం మండల కేంద్రంలోని పోలింగ్ బూత్లలో బి ఎల్ వో లు చేపట్టిన ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. రెండు రోజులపాటు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నమోదు కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో బిఎల్వోలు, నూతన ఓటర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన ఎఎస్ పిఐఆర్ ప్రారంభం



సంగారెడ్డి, మేజర్ న్యూస్ : మల్కాపూర్ చౌరస్తాలో ఎంటర్ప్రైజెస్'ను నిర్వహకులతో ప్రారంభించిన టిజిఐఐసి. చైర్మన్ నిర్మలజగ్గారెడ్డి.. సంగారెడ్డి చౌరస్తా పెప్సి కంపెనీ పక్కన తెలంగాణ టౌన్ షిప్ వద్ద నూతనంగా అన్ని రకాల బ్రాండెడ్ టైల్స్,సానిటరీ, ఎలక్ట్రికల్ హార్డ్ వేర్ వస్తువులతో ఏర్పాటు చేసిన (ఎఎస్ పిఐఆర్ ఇ) ఎంటర్ప్రైజెస్ ను మేనేజ్మెంట్ జె.సతీష్ రెడ్డి, జె. కార్తీక్ రెడ్డి, సాయితేజరెడ్డి, సాయిమల్లికార్జున్ గుప్త లతో కలిసి తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ నిర్మలజగ్గారెడ్డి ప్రారంభించారు. ఈప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించాలి



బెజ్జంకి,సూర్యన్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు కుటుంబ సభ్యుల వివరాలతో ప్రజలు ఎన్యూమరేటర్లకు సహకరించాలని పంచాయతీ కార్యదర్శి ప్రణీత్ రెడ్డి ఆదివారం తెలిపారు. నేటి నుండి ఎన్యూమరేటర్లు ఇంటింటిని సందర్శించి సర్వ వివరాలను నమోదు చేస్తారని కుటుంబ సభ్యుల ఆధార్, రేషన్ కార్డు, భూమి ఉంటే పట్టా వివరాలను అంది దించాలని అయన సూచించారు.

# భారంగా మారుతున్న ఈఎస్ఐ వైద్య సేవలు

**- ఈ ఎస్ ఐ బాచుపల్లి నుంచి బొల్లారం తరలించాలి - సమయపాలన, రాకపోకలతో ఇబ్బందులు - అధికారులు ప్రజాప్రతినిధుల చొరవతోనే సాధ్యం**



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పారిశ్రామిక వాడ కార్మికులకు ఈఎస్ఐ వైద్య సేవలు అందడంలో జాప్యం ఎదుర్కొంటున్నారు.బొల్లారం పారిశ్రామికవాడలో దాదాపు 200 పరిశ్రమలు ఉన్నాయి.వీటిలో దాదాపు 70 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు.వీరిలో 63 వేల ఈఎస్ఐ కార్డులు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. పరిశ్రమలు ఒకచోట వైద్య సేవలు మరొకచోట ఐడిఏ బొల్లారం పారిశ్రామికవాడలో వందల సంఖ్యలో పరిశ్రమలు ఉన్నాయి.వీటిలో పెద్ద సంఖ్యలో కార్మికులు వలస వచ్చి పని చేస్తున్నారు. కాగా ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వం ఈఎస్ఐ ఆసుపత్రులను ఏర్పాటు చేసింది.అందుకుగాను బొల్లారం పారిశ్రామిక వాడ కార్మికుల కోసం సమీపంలోని బాచుపల్లి లో ఈఎస్ఐ ఆసుపత్రిని అధికారులు ఏర్పాటు చేశారు.పరిశ్రమలన్నీ బొల్లారంలో ఉండగా ఈఎస్ఐ ఆసుపత్రిని మాత్రం నాలుగు కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేశారు. అద్దె భవనంలోనే కార్మికులకు ఈఎస్ఐ సేవలు అందిస్తున్నారు.కాగా దూర భారం పెరగడంతో కార్మికులు సరైన సమయంలో వైద్య సేవలు పొందలేకపోతున్నారు. వెళ్లాలన్నా కూడా అవస్థలు ఎదుర్కొంటున్నారు.



**కార్మికుడు సత్యనారాయణ (బొల్లారం)**

**బొల్లారంలోనే సేవలు అందించాలి :** బొల్లారం పారిశ్రామిక వాడలో పనిచేసే కార్మికులకు స్థానికంగానే ఈఎస్ఐ సేవలను అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయంపై పలుమార్లు స్థానిక నాయకులతో కలిసి మంత్రిని, ఎమ్మెల్యేను విజ్ఞప్తి చేసిన సందర్భాలు ఉన్నాయి.బాచుపల్లి లో ఏర్పాటు చేసిన ఆసుపత్రిని బొల్లారం తరలించాలని కోరుతున్నారు.కానీ ఇప్పటివరకు అటువైపుగా



ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమర్నహం.

**నిర్మించి నిరుపయోగంగా భవనం :** బొల్లారం లోని గాంధీ నగర్ లో సర్వేనెంబర్ 284లో ఈఎస్ఐ ఆసుపత్రి కోసం సి ఎస్ ఆర్ నిధులతో భవనాన్ని నిర్మించారు.నిర్మించిన భవనంలోకి వైద్య సేవలను తరలించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పై కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బాచుపల్లి లో అద్దె భవనంలో కొనసాగిస్తున్న ఈఎస్ఐ వైద్య సేవలను తక్షణమే బొల్లారంలో నిర్మించిన భవనంలోకి తరలించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. దీని ద్వారా కార్మిక కుటుంబాలకు ఆరోగ్య సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**వైద్యం కోసం నాలుగు కిలోమీటర్లు వెళ్లాలి :** బొల్లారం పారిశ్రామికవాడలో పనిచేసే కార్మికులు వైద్య సేవల కోసం నాలుగు కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోంది. స్థానికంగా నిర్మించిన భవనంలోనే వైద్య సేవలు అందించేలా అధికారులు నాయకులు చొరవ తీసుకోవాలి. వైద్యసేవలకని వెళితే ఆర్థిక భారంతో పాటు సమయ పాలన కష్టతరంగా మారుతుంది. ఇప్పటికైనా అధికారులు కార్మికులకు సరైన న్యాయం చేసి ఈఎస్ఐ ఆసుపత్రిని బొల్లారంలో నిర్వహించాలి.

# సిపిఎం పార్టీ చేర్యాల పట్టణ నూతన కమిటీ ఎన్నిక

**చేర్యాల పట్టణ నూతన కార్యదర్శిగా రాళ్ల బండి నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నిక**



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల:సిపిఎం చేర్యాల పట్టణ కార్యదర్శిగా రాళ్ల బండి నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నిక సిపిఎం చేర్యాల పట్టణ 20వ మహాసభ స్థానిక వాసవి గార్డెన్ లో ముత్యాల ప్రభాకర్ ఇప్పకాయల శోభ పోలోజు శ్రీహరి గార్ల అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ చేర్యాల పట్టణ సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేస్తున్నటువంటి సిపిఎం పార్టీని ప్రజలు ఆదరించాలని మహాసభల విజయవంతనికి కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ మాసభలో సిపిఎం కార్యదర్శిగా రాళ్ల బండి నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఆయన ప్రకటించారు. దాని అనంతరం రాళ్ల బండి నాగరాజు మాట్లాడుతూ చేర్యాల పట్టణంలో అనేకమైన సమస్యలతో ఉన్నాయని వారు తెలియజేశారు.ఆ సమస్యలను పట్టించుకునేటువంటి నాధుడు లేడని వారు తెలిపారు చేర్యాల పట్టణ నాలుగున్నర సంవత్సరాలు గడిచిన చేర్యాల పట్టణం అభివృద్ధికి వెనక్కి పోతుందని వారు తెలియజేసారు చేర్యాల పట్టణం సమస్యల పైన సిపిఎం పార్టీ నూతన కమిటీ పోరాటాల నిర్వహిస్తుందని వారు తెలియజేశారు నూతన పట్టణ కమిటీ సభ్యులుగా పోలోజు శ్రీహరి ముత్యాల ప్రభాకర్,ఆముదాల నర్సిరెడ్డి,బోయిన మల్లేశం ఇప్పకాయల శోభ,రాళ్ల బండి భాస్కర్ ఆముదాల రంజిత్ రెడ్డి,ఎర్ర బోసు అశోక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

## మాజీ సర్పంచ్ దండు నాగార్జున మానస వివాహ వేడుకల్లో అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల పరిధిలోని ఔరంగ నగర్ గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ దండు నాగార్జున మానస వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదివారం నాడు పాల్గొని నుతన వధూవరులను ఆశీర్వదించారు ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు చేవెళ్ల విట్టల్ ఉపాధ్యక్షులు మల్లేష్ కురుమ టెంపుల్ మాజీ చైర్మన్. సంగమేశ్వర్ పటేల్. ప్రధాన కార్యదర్శి శంకర్, మండల పార్టీ యూత్.అధ్యక్షుడు.అంజి. ముదిరాజ్.వరం మాజీ వైస్ చైర్మన్ తుకారాం వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచులు ప్రవీణ్ కుమార్ హనుమంతు, ప్రవీణ్ కృష్ణారెడ్డి , కృష్ణ , శంకర్ మొగ్గప్ప , అడివయ్య . ఔరంగ నగర్ గ్రామ మాజీ సర్పంచ్ శంకరయ్య ఎంపిటిసిలు విష్ణువర్ధన్ రెడ్డి శివకుమార్ పటేల్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు యాదగిరి , కాశీ. బస్వరాజ్ .పటేల్ , మల్లు పటేల్, శంకరయ్య సౌకారి , సంగమేష్,. శ్రీహరి నరేష్ వివిధ గ్రామాల యువకులు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొని నుతన దంపతులకు ఆశీర్వదించారు

# దుబ్బాక మండల రెడ్డి సంఘం అధ్యక్షుడిగా : కిష్టమ్మ గారి సుభాష్ రెడ్డి

దుబ్బాక ( అర్ సి) దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక మండల రెడ్డి సంఘం అధ్యక్షుడిగా కిష్టమ్మ గారి సుభాష్ రెడ్డి ఘన విజయం సాధించారు.రెడ్డి సంఘం భవనంలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్ష పదవికి ఇద్దరు పోటీపడ్డారు.ఇందులో కిష్టమ్మ గారి సుభాష్ రెడ్డి, గుండెల్లి నరేష్ రెడ్డి పోటి పడ్డారు.మొత్తం 107 ఓట్లు ఉండగా అందులో 105 ఓట్లు పోలయ్యాయి. కిష్టమ్మ గారి సుభాష్ రెడ్డికి 72 ఓట్లు రాగా గుండెల్ని నరేష్ రెడ్డికి 33 ఓట్లు వచ్చాయి. గుండెల్లి నరేష్ రెడ్డి పై కిష్టమ్మ గారి సుభాష్ రెడ్డి 39 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.ఉపాధ్యక్షుడి పదవికి సైతం ఎన్నికలు నిర్వహించగా 105 ఓట్లు పోలయ్యాయి.అందులో పాతూరి అంజిరెడ్డికి 61 ఓట్లు రాగా, మల్లు గారి రామచంద్ర రెడ్డికి 45 ఓట్లు వచ్చాయి.దమల్లు గారి చంద్రారెడ్డిపై పాతూరి అంజిరెడ్డి17 ఓట్ల మెజారిటీతో ఉపాధ్యక్షుడిగా గెలుపొందారు.రెడ్డి సంఘం అధ్యక్షుడిగా కిష్టమ్మ గారి సుభాష్ రెడ్డి, ఉ పాధ్యక్షుడిగా పాతూరి అంజిరెడ్డి లు గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా ఎంగారి అనిల్ రెడ్డి,కార్యదర్శిగా లక్కిరెడ్డి లింగారెడ్డి, క్యాషియర్ గా



గుడికందుల సందీప్ రెడ్డి లను రెడ్డి సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారిని రెడ్డి సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. నూతన అధ్యక్షుడు కిష్టమ్మ గారి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంఘం సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. నా గెలుపుకు కృషి చేసిన రెడ్డి సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# రెండు ఎల్ వో సి లను అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్

చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల :– చేర్యాల మండలం కడవేర్గు, చిట్యాల గ్రామాల నిరుపేద ముదిరాజ్, దళిత సామాజిక వర్గ కుటుంబాలకు దాదాపు 4,00,000 రూపాయల రెండు ఎల్ వో సి లను అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్.జనగామ నియోజకవర్గం చేర్యాల మండలం కడవేర్గు గ్రామ నిరుపేద ముదిరాజ్ సామాజిక వర్గ కుటుంబానికి చెందిన జంగ ఆశయ్య రోడ్డు ప్రమాదంలో కాలుకు తీవ్ర గాయం కావడంతో నడవలేని పరిస్థితుల్లో ఉండగా కాలుసర్జరీకి. అలాగే చేర్యాల మండలం చిట్యాల గ్రామ నిరుపేద దళిత సామాజిక వర్గ కుటుంబానికి చెందిన నాగారం పోశయ్య కు కాలుకు తీవ్రమైన ఇన్ఫెక్షన్ కావడంతో ఇద్దరి చికిత్సలకు పెద్దమొత్తములో డబ్బులు అవసరంపడగా నిరుపేదలు కావడంతో, స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ వెంటనే బీసీ సంక్షేమ మరియు రవాణ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి ఇద్దరికీ చెరో రెండు లక్షల రూపాయల (4,00,000)ఎల్ వో సి లనుమంజూరు చేయించారు.అట ఎల్ వో సి మంజూరు పత్రాలనుభాదితకుటుంబసభ్యులకు వారి గ్రామంలో నాగపురి కిరణ్ కుమార్అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులుమాట్లాడుతూCMRF(ఎల్ వో సి )ని మంజూరు చేయించిన



మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు అలాగే నాగపురి కిరణ్ కుమార్ గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మాజీ మండల అధ్యక్షులు అది శ్రీనివాస్,గ్రామశాఖ అధ్యక్షుడు బాగోతం బాలచందర్,యూత్ అధ్యక్షుడు నిరటి విజయ్,మాజీ టెంపుల్ డైరెక్టర్ తాళ్లపల్లి రమేష్,నాయకులు సుదర్శన్, షఫీ, ముత్తయ్య,బస్స శ్రీనివాస్, నాజర్,తడెం రమేష్ ,వినీత్, లింగారెడ్డి, శివ,నరేందర్, జల్లి వేణు,నౌషాద్, కనకయ్య,బయ్యర్పు అంజి, ఆరుట్ల లింగం సోషల్ మీడియా, గదరాజు నరేష్, గదరాజు సురేందర్ ,అనిల్, పిట్టల స్వామి, ఎర్రబోయిన వెంకట్,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి సర్వే ను పరిశీలించిన పేట తాసిల్దార్



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ను పెద్ద శంకరంపేట తాసిల్దార్ పెద్ద శంకరంపేట తో పాటు మండల పరిధిలోని కమలాపూర్ గ్రామంలో ఆదివారం పరిశీలించారు.. ఈ సందర్భంగా ఇంటింటి సర్వే చేస్తున్న అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు.. సమగ్ర సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా సక్రమంగా నమోదు చేయాలన్నారు.. పెద్ద శంకరంపేట లో ఇంటింటి సర్వేలో భాగంగా సంబంధిత అధికారులు ఇంటింటికి వెళ్లి యజమాని వివరాలను కుటుంబ సభ్యుల వివరాలను సంబంధిత పత్రంలో నమోదు చేస్తున్నారు.. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు .. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పిదాలకు తావు లేకుండా సమగ్ర సర్వేలో వివరాలు నమోదు చేయాలి

- సర్వేకు ప్రజలు సహకరించాలి. - రెండవరోజు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పరిశీలించిన కలెక్టర్.
- పుల్కల్ మండలం గొంగ్లూర్ లో పోలింగ్ బూత్, సమగ్ర సర్వే పరిశీలన. - పుల్కల్ లో ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ. - పంట సాగు వివరాలు సక్రమంగా నమోదు చేయని వ్యవసాయ అధికారులపై చర్యలు తప్పవు.

: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ ఇంటింటి కుటుంబ సర్వేలో సమగ్ర సమాచారాన్ని సేకరించాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. పుల్కల్ మండలం, గొంగ్లూరు గ్రామంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ప్రక్రియను కలెక్టర్ ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరిస్తున్న తీరును, నిర్ణీత ఫారాలలో ఆయా కోడ్ ల వారీగా వివరాలు నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, సిబ్బందికి పలు సూచనలు చేశారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే జిల్లాలోని 647 గ్రామ పంచాయతీలతో పాటు, సంగారెడ్డి, అందోల్, నారాయణఖేడ్, జహీరాబాద్, సదాశివపేట, బొల్లారం, తెల్లాపూర్, అమీనాపూర్ మున్సిపాలిటీ లలో సజావుగా సాగుతోందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 4.10 లక్షల నివాస గృహాలను, 3400 ఎన్యుమరేషన్ బ్లాక్ లుగా విభజిస్తూ,150 ఇళ్లకు ఒక ఎన్యుమరేటర్ ను, 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్వైజర్ చొప్పున నియమించామన్నారు. సర్వే నిర్వహించాల్సిన తీరుపై శిక్షణా తరగతుల ద్వారా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు క్షుణ్ణంగా అవగాహన కల్పించామని అన్నారు. సమగ్ర సర్వేను నియోజవర్గ ప్రత్యేక అధికారులు మండల ప్రత్యేక అధికారులు, ఆర్డీఓలు, ఎంపీడీఓలు, తహశీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా జిల్లాలో సమగ్ర ఇంటింటి సర్వే కొనసాగుతోందని, ప్రజల నుండి సేకరించిన సమాచారాన్ని డేటా ఎంట్రీ ఆపరేటర్ల ద్వారా ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేసేలా అవసరమైన చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు. ఎలాంటి సంశయాలకు లోనవకుండా ప్రజలు సర్వే ప్రక్రియలో భాగస్వాములై తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టర్ గొంగ్లూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో గల పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రియలో భాగంగా చేపడుతున్న ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఇదివరకు నిర్వహించిన ఇంటింటి పరిశీలన సందర్భంగా గుర్తించిన కొత్త ఓటర్ల పేర్లు ఓటరు జాబితాలో చేర్చబడ్డాయా లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించాలని బీఎల్ఓ, సూపర్వైజర్లకు సూచించారు. అదేవిధంగా ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు, మృతి చెందిన ఓటర్ల వివరాలు ఓటరు జాబితా నుండి తొలగింపు జరిగిందా లేదా అన్నది పరిశీలించుకోవాలని అన్నారు. అనంతరం కలెక్టర్ పుల్కల్ మండల కేంద్రంలో సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతు వారీగా ధాన్యం కొనుగోలు, బిల్లుల చెల్లింపుల వివరాలతో కూడిన రిజిస్టర్ ను పరిశీలించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు రవాణా చేసిన వివరాలతో కూడిన ట్రక్ షీట్లను తనిఖీ చేశారు. వెంట వెంటనే ఓపీఎంఎస్ ఎంట్రీలు చేయాలని, తద్వారా రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరుగుతాయని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు. సన్నధాన్యం, దొడ్డుధాన్యం వివరాలను ఆన్లైన్లో నమోదు సందర్భంగా జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. రైతులు సాగుచేసిన పంటల వివరాలు నమోదు ప్రక్రియలు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి రైతులు తీసుకెళ్లారు. అధికారులు నిర్లక్ష్యం



కారణంగా పంట రికార్డులు సరైన విధంగా నమోదు కావడం లేదని దీంతో రైతుల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు రైతులు కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. వ్యవసాయం విస్తీర్ణ అధికారులు ప్రతి రైతు ఏ పంట సాగు చేశారు,అనే వివరాలు సక్రమంగా నమోదు చేయాలని బాధ్యతారహిత్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో అందోల్ ఆర్డిఓ పాండు, పుల్కల్ తహశీల్దార్ కిరణ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం : జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని నల్లంపల్లి లోని రోడ్డు ప్రమాదంలో ఆటోను ట్రాక్టర్ ఢీకొని పింప్పడ్ పల్లి గ్రామానికి చెందిన లాలూ బి, 19 మృతి చెందిన విషయం తెలిసిందే, ఆ కుటుంబానికి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ ఆదేశాల మేరకు ఆదివారం నాడు పరామర్శించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ న్యాయవాది జి అంజయ్య, మృతు రాలి తండ్రి సోపిమీయాకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. మృతురాలి కుటుంబానికి అన్ని విధాలా ఆదుకుంటామని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆమీ ఇచ్చారని జి అంజయ్య తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు

# నూతన బ్యాంక్ని ప్రారంభించిన

## ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణ పరిధిలోని ఆదర్శ్ కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ బ్రాంచ్ నీ ఆదివారం ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది ఆదర్శ్ కోఆపరేటివ్ బ్యాంక్ సీఈవో వెంకటరమణ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ని శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట బ్లాక్ కాంగ్రెస్



అధ్యక్షులు బోజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాహెర్ కాంగ్రెస్ రమేష్ చౌహాన్ సద్దాం కౌన్సిలర్ శంకర్ ముదిరాజ్ ముంతాజ్ సెట్ జైపాల్ రెడ్డి గౌస్ చిస్థి కొంగరి ఏంఎస్యుఐ నియోజకవర్గ అధ్యక్షులు దిలీప్ రెడ్డి రాజు మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# జాతీయస్థాయి రోయింగ్ క్రీడల్లో రెండు వరుస

## పథకాలు సాధించిన అశ్వథామ



మద్దూర్/దూల్మిట్ట మేజర్ న్యూస్... మండల కేంద్రానికి చెందిన మాజీ జడ్పిటిసి నాచగోని పద్మ వెంకట్ గౌడ్ ల కుమారుడు నాచగోని అశ్వథామ, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట్, లో పదవ తరగతి చదువుతూ. జాతీయ, నేషనల్, స్థాయిలో జరిగిన రోయింగ్, క్రీడల్లో పాల్గొని వరుసగా రెండు పథకాలు సాధించాడు. అక్టోబర్ 25న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం గోరఖ్పూర్ లో నిర్వహించిన రోయింగ్. 25వ నేషనల్ సబ్ జూనియర్ ఛాంపియన్ షిప్ లో. కౌస్యం పథకం, నవంబర్ 5 నుండి కేరళ రాష్ట్రం అలిపి లో ఆల్ ఇండియా ఇంటర్ స్పోర్ట్స్ అథారిటీ ఇండియా 2024 రోయింగ్ ఛాంపియన్ షిప్ లో రజతం పథకం , సాధించాడు. రోయింగ్ క్రీడల్లో అశ్వథామ, రెండు పథకాలు సాధించడం పట్ల తల్లిదండ్రులు నాచగోని పద్మ వెంకట్ గౌడ్,లు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్, ఎల్ వో సి ల అందజేత



చేర్యాల/మేజర్ న్యూస్ : చేర్యాల మండలంలోని కడవేరుగు చిట్యాల గ్రామాల బాధిత నిరుపేద కుటుంబాలకు సుమారు నాలుగు లక్షల రూపాయల ఎల్ఓసి సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. పేదల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతిగా నిలుస్తుంది అన్నారు. నిరుపేద కుటుంబాలకు ఎల్ఓసి సిఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేయించిన జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మాజీ మండల అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాగోతం బాలచందర్ యూత్ అధ్యక్షులు నీరటి విజయ్ మాజీ టెంపుల్ డైరెక్టర్ తాళ్లపల్లి రమేష్, నియోజకవర్గ ఓబీసీ సెల్ చైర్మన్ జానకి స్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు యాదగిరి మోకు మల్లారెడ్డి, శ్రీకాంత్ దయ్యాల రాజు నాయకులు ఆరుట్ల వినీత్, లింగం సోషల్ మీడియా గగరాజ్ నరేష్ సురేందర్ అనిల్ పిట్టల స్వామి, దేవయ్య పార్థసారథి సుధాకర్ అంజయ్య కరుణాకర్ సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

# మైనంపల్లి రెచ్చగొట్టె రాజకీయం మానుకోవాలి..!

## -బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్



చిన్నకోడూరు, మేజర్ న్యూస్ : మైనంపల్లి హన్మంతరావు రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకుని, సిద్దిపేట అభివృద్ధి పై దృష్టి సారించాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమ క్రియాశీలి కేసీఆర్ వెన్నంటే ఉంటూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధనలో ముఖ్య భూమిక పోషించిన ఓటమెరుగని ధీరుడు హరీష్ రావు పై మైనంపల్లి ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. సిద్దిపేట నా రెండు కళ్ళు..ప్రజలే నాకు శ్రీరామ రక్ష అనే భావంతో రోజు 18 గంటలు పనిచేస్తూ అభివృద్ధిలో సిద్దిపేట ను దేశంలో అగ్రగామిగా నిలిపిన హరీష్ రావు ను విమర్శిస్తే ఆకాశానికి చూసి ఉమ్మినట్లేనని అన్నారు. మైనంపల్లి ఇప్పుడున్నది మీ కాంగ్రెస్ ప్రభుత్వమే కదా...రెచ్చగొట్టే మాటలు మాని హరీష్ రావు చేసిన అభివృద్ధి కంటే...విమర్శల భ్రమలో నుండి బయటకొచ్చి ఇంకేమైనా సిద్దిపేటను అభివృద్ధి చేయగలనా ఆలోచించి ముందుకు రావాలన్నారు. ఉద్యమ నేత,అభివృద్ధి ప్రధాత హరీష్ రావును,బిఆర్ఎస్ నాయకులపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంపరి కనకయ్య, నాయకులు సుంచు రమేష్, గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి , మన్నె ఆనంద్, అల్లంటీ కనకయ్య ఉన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్: నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణ పరిధిలోని ఎమ్మెల్యే సంజీవరెడ్డి నివాసంలో ఆదివారం సిర్గాపూర్ మండల కేంద్ర మరియు నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం మరియు మైకోడ్ గ్రామాలకు సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును మరియు వసర్ గ్రామానికి చెందిన రాజు సాగర్ కి ఎల్ఓసి చెక్కునులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల.సంజీవ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోజి రెడ్డి పిసిసి సభ్యులు మున్నూరు కిషన్ రమేష్ చౌహాన్ మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి తాజా మాజీ సర్పంచ్ స్వప్న ముంతాజ్ సెట్ పండరి రెడ్డి అనంతరావు పాటిల్ బాబు రావు అస్రోజ్, కాశినాథ్ సెట్ శివాజీ పాటిల్ శుభష్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు

# భవాని రెడ్డిని కలిసిన కాంగ్రెస్ శ్రేణులు



బెజ్జంకి,సూర్యన్యూస్: వ్యవసాయ శాఖ కమీషన్ మెంబర్ గా నియామకమైన భవాని రెడ్డిని హైదరాబాద్ యందు తన స్వగృహంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించినట్టు ఆర్టీఐ ప్రచార కమిటీ చైర్మన్ రాసూరి మల్లికార్జున్ తెలిపారు.ఎలాంటి అంక్షల్లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ రైతులకు వర్తింపజేయాలని కాంగ్రెస్ శ్రేణులు భవాని రెడ్డికి విజ్ఞప్తి చేయగా.సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి, చైర్మన్ కోదండ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్తానని భవాని రెడ్డి వెల్లడించినట్టు మల్లికార్జున్ తెలిపారు.గాదం స్వామి,పులి రమేశ్,గాదం మల్లికార్జున్ పాల్గొన్నారు.

# మేము తలుచుకుంటే రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకుల పరిస్థితి?

## సాకి బాలలక్ష్మి,ఆనంద్



సిద్దిపేట:మేజర్ న్యూస్: కాంగ్రెస్ అంటేనే ప్రజాస్వామ్యమని అటువంటి ప్రజాస్వామ్య పరిపాలనలో బిఆర్ఎస్ నాయకులు తమ ఉనికి ప్రమాదంలో పడుతుందని గమనించినట్టున్నారని అందుకే ఏది పడితే అది ఇష్టం వచ్చిన రీతిగా మాట్లాడుతున్నారని అన్నారు సిద్దిపేట 37వ వార్డ్ కౌన్సిలర్ సాకి బాలలక్ష్మి,ఆనంద్.ఆదివారం స్థానిక వార్డు కార్యాలయంలో మీడియాతో బాలలక్ష్మి ఆనంద్ మాట్లాడుతూ తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ గౌడ్ ఆదేశాలు ఇచ్చి బిఆర్ఎస్ నాయకులను ఎక్కడికక్కడ అడ్డుకొమ్మంటే రాష్ట్రంలోని ఏ నియోజకవర్గంలోనైనా బిఆర్ఎస్ నాయకుల పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోమని మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుకు హితవు పలికారు.తమ వార్డు పరిధిలో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా విజయవంతంగా జరగడం,ప్రజల్లో కాంగ్రెస్ పై అభిమానం చూసి తట్టుకోలేని బిఆర్ఎస్ నాయకులు మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు,వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ పాల సాయిరాం,కౌన్సిలర్ బ్రాహ్మం తదితర నాయకులు ప్రెస్ మీట్ లు పెట్టి మరీ మైనంపల్లి హనుమంతరావుకు సిద్దిపేటలో ఏం పని అని మాట్లాడుతూ ఏదో రాద్ధాంతం చేసే ప్రయత్నం చేస్తున్నారని హింసా రాజకీయాలకు పాల్పడే విధంగా కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య పరిపాలనలో ఒక ప్రజా నాయకుడు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ కార్యక్రమాలు జరిగినా పాల్గొనే అవకాశం అర్హత తమ కాంగ్రెస్ పార్టీలో ఉంటుందని అందులో భాగంగానే మైనంపల్లి హనుమంతరావు సిద్దిపేట కార్యక్రమాల్లో పాల్గొంటున్నాడని తెలిపారు.మరి హరీష్ రావు రాష్ట్రవ్యాప్తంగా వివిధ నియోజకవర్గాల్లో ఎలా తిరుగుతున్నాడని ఆ విషయంలో తమ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనాడు అడ్డు చెప్పలేదని ఏమాత్రం అవగాహన లేకుండా బిఆర్ఎస్ నాయకులు ఇలా ఎలా మాట్లాడుతున్నారని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.ఇకనైనా అధికార పార్టీ మీద,పార్టీ నాయకుల మీద దృష్టి పెట్టడం మానేసి ప్రజల్లో ఉండి ప్రజల మధ్య తమ ఉనికిని చాటుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాకి శ్రీనివాస్,గ్యాదరి భూమలింగం,గ్యాదరి మధు,గుజ్జరి రామదాస్,పిడిశెట్టి రాములు,పారక రవి,సాకీ రఘు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేకు ప్రజలంతా సహకరించాలి

## సిద్దిపేట అర్బన్ ఎమ్మార్వో సలీం మియా



సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలంతా సహకరించాలని సిద్ధిపేట అర్బన్ ఎమ్మార్వో సలీం మియా అన్నారు. ఆదివారం అర్బన్ మండలంలోని బొగ్గులోని బండ, మిట్టపల్లి, ఎల్లుపల్లి, బురుగుపల్లి తదితర గ్రామాలలో ఆయన ఆర్ఐ బాలయ్యతో కలిసి సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా సర్వేకు వచ్చిన అధికారులకు సహకరించాలన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన హరీష్ రావు

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం ఘనపూర్ లో శనివారం రోజున విగ్రహాన్ని ఆవిష్కరించిన హరీష్ రావు తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించడం నా అదృష్టంగా భావిస్తున్నా. చిన్న గణపురంలో తెలంగాణ ఉద్యమం నాటి రోజులు గుర్తుకు వస్తున్నాయి.ఈ కార్యక్రమాన్ని ఇంత గొప్పగా నిర్వహించిన యువతకు, గ్రామ పెద్దలకు, విద్యార్థులకు అందరికీ నా అభినందనలు.తెలంగాణ తల్లి మన ఉద్యమానికి నిత్యం స్ఫూర్తి నిచ్చేది. ఆ తల్లి దీవెనలతోనే మనకు రాష్ట్రం వచ్చింది. కేసీఆర్ గారు ఎంతో కష్టపడి తెలంగాణ తెచ్చి తెలంగాణ స్తిత్వాన్ని నిలబెట్టారు. తెలంగాణ రాకముందు మెదక్ జిల్లా ఎలా ఉండెను మనందరికీ తెలుసు. తెలంగాణ వచ్చిన తర్వాత మెదక్ జిల్లా ఎలా అభివృద్ధి చెందిందో మన కళ్ళ ముందు సాక్ష్యంగా ఉంది. తెలంగాణ ఉద్యమంలో ఆంధ్ర బాబుల సంచులు మోసి ఉద్యమంపై తుపాకీ ఎక్కుపెట్టినోడు రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగువేల రూపాయలు ఇస్తామని చెప్పి మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ . కానీ ఇవ్వాల్సిన 2000 కూడా రెండు నెలలు కూడా ఇవ్వలేదు.
కేసీఆర్ ఇస్తున్న బతుకమ్మ చీరలు ఒకటే, నేను గెలిస్తే రెండు ఇస్తామని చెప్పాడు. కానీ ఇపుడు కేసీఆర్ ఇచ్చిన రైతుబంధు బందు, బతుకమ్మ చీరలు బందు, పెన్షన్లు బందు. కాంగ్రెస్ కార్యకర్తలు కూడా కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చి మోసం చేసిందని, కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకోవడానికి కూడా ముఖం లేదని అంటున్నారు. తెలంగాణ తల్లిని ఉద్యమంలో అందరూ మొక్కారు. నేడు ఆ తల్లిని స్వయాన సీఎం రేవంత్ మన నుంచి వేరు చేయడం దుర్మార్గం. తల్లి ఎప్పటికైనా తల్లేబీ ఉద్యమంలో ఓ తల్లి పాలనలో మరో తల్లి ఉండడం సాధ్యమేనా? రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత జై తెలంగాణ నినాదాన్ని కనుమరుగు చేసే ప్రయత్నం చేస్తున్నాడు. ఆయన కావాలనే జై తెలంగాణ నినాదం ఇవ్వడం లేదు. కాంగ్రెస్ కార్యకర్తలు కూడా తమ సీఎంకు



కోపం వస్తుందని తెలంగాణ పేరు ఎత్తడం లేదు. ఏ రాష్ట్రం నాయకుడైనా తాను పుట్టిన గడ్డకు జై కొడతాడు. రేవంత్ రెడ్డి ఇక్కడి వాడు కాడేమో! రేవంత్ రెడ్డి ఎన్నికల్లో చెప్పిన హామీలు నెరవేర్చినట్టుగానే చెప్పని పనులు చేస్తాడట. తెలంగాణ తల్లి విగ్రహం మారుస్తా, తెలంగాణ చిహ్నం మారుస్తానని అంటున్నాడు. తెలంగాణ ఉద్యమంపై రేవంత్ రెడ్డికి ఎంత అక్కసు ఉన్నా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆయన జై తెలంగాణ అనాల్సిందే. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయడం అంటే తెలంగాణ ఆనవాళ్లు చెరిపేయడమే. అని కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి పై విమర్శలు గుప్పించాడు ఘనపూర్ లోని తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణకు మండల నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు మండల అధ్యక్షులు గౌరీ శంకర్. నరేందర్ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి. అరిగే రమేష్ కుమార్. యువత అధ్యక్షులు సంతోష్ రావు. తో పాటు రవితేజ రెడ్డి నరసింహులు. ఆరే రవి జెడ్పిటిసి మేఘమాల సంతోష్. ఎంపీపీ మంజుల కాశీనాథ్. అధ్యక్షులు దుర్గ ప్రసాద్ గౌడ్. యండుగల కృష్ణ. ముత్యం ప్రవీణ్ కుమార్. గ్యాస్ కృష్ణ. బి ఆర్ఎస్ నాయకుడు కార్యకర్తలు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గురుకులాల 10వ జోనల్ క్రీడలకు సర్వం సిద్ధం

మెదక్: మేజర్ న్యూస్ ప్రతినిధి...మెదక్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల (బాలికల) మైదానంలో సోమవారం నుంచి సిరిసిల్ల జోనల్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు కో ఆర్డినేటర్, ప్రిన్సిపల్ సువర్ణ లత తెలిపారు. ఆదివారం మైదానంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగు రోజుల పాటు జరిగే పోటీలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. గురుకుల పాఠశాల, కళాశాల రాష్ట్ర కార్యదర్శి అలుగు వర్షిణి ఆదేశాల మేరకు విద్యార్థులకు, సిబ్బం దికి అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. కరీంనగర్ రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లోని 13 గురుకులాలు, కళాశాలల నుంచి 1100 మంది విద్యార్థి నులు పోటీలకు హాజరవుతున్నారని తెలిపారు. అండర్ 14, 17, 19 మూడు విభాగాల్లో క్రీడలు నిర్వహిస్తు న్నట్లు పేర్కొన్నారు. పరుగు పందెం, డిస్కస్ త్రో, లాంగ్ జంప్, ఐ జంప్, తోపాటు అథ్లెటిక్స్ పోటీలు ఉంటాయన్నారు. విద్యార్థినులకు, పీఈటీలకు, ఎస్కార్టులకు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కమిటీలను వేశామన్నారు. 13మంది పీడీలు, 13మంది పీఈటీలు పాల్గొంటారని తెలిపారు. క్రీడల నిర్వహణకు 15 కమిటీలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

కెసిఆర్ పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వాక్యాలు సమాజం తలదించుకునేలా ఉన్నాయని మూసీ నది ప్రక్షాళన కంటే ముందు మీ కంపునోరు ప్రక్షాళన చేసుకోవాలని తెలంగాణ స్టేట్ యూత్ వింగ్ అధ్యక్షులు జుబేర్ పాషా అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం చావు నోట్లో తలపెట్టి అహింసా మార్గంలో 14 ఏళ్లు పోరాటాన్ని కొనసాగించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన చరిత్రకారుడు కేసీఆర్ అని ఆయన పాలనలో రాష్ట్ర ప్రజలకు ఎలాంటి కష్టాలు చూడలేదని రైతుల సంక్షేమం కోసం సాగునీరు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి రైతు కన్నుల్లో కన్నీళ్లు తుడిచిన కర్షకుడు కెసిఆర్ అని కాంగ్రెస్ పాలనలో తాగడానికి బిందెడు నీళ్లు లేక మూసీ నదిలోని మురికి నీరు తాగిన ప్రజలు కెసిఆర్ చేపట్టిన మిషన్ భగీరథ పథకం ఎస్9 న్యూస్ ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగినీరు అందించారన్నారు వ్యవసాయం బాగుంటే రైతు బాగుంటాడు అనే ఆలోచనతో రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని కెసిఆర్ పాలనలో ఏ ఒక్క రైతన్న ఆత్మహత్య చేసుకున్నారా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు నేతల నేతన్నల సంక్షేమం కోసం ప్రతి బతుకమ్మ పండుగలకు నేత కార్మికులతో నేసిన చీరలను పంపిణీ చేశారని గ్రామీణ ప్రాంత ప్రజల కోసం కార్పొరేట్ స్థాయి వైద్య సౌకర్యాలు అందడం కోసం ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఆసుపత్రులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు అందరికీ ఉచిత విద్య అందాలనే ఉద్దేశంతో కేజీ టు పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తూ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ ఆడపడుచులకు అన్నగా మేనమామగా అన్ని రకాల సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేసీఆర్ దేనని కేవలం ముఖ్యమంత్రి పదవి పొందినామని అహంకారంతో మాజీ సీఎం కేసీఆర్ పై కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారని నిజంగా తెలంగాణ ప్రజల మీద మీకు ప్రేమ ఉంటే ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలు అమలు చేసి చూపించాలని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి కేసిఆర్ పై చేస్తున్న ఆరోపణలు మానుకోవాలన్నారు.

# వేధింపులకు గురి చేస్తున్న విద్యాశాఖ అధికారులు

## వికాలాంగుడు , ప్రభుత్వ టీచర్ బూర శ్రీనివాస్ ఆవేదన



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తాను విదేశాలకు వెళ్లాననే నెపంతో విద్యాశాఖాధికారులు షోకాజ్ నోటిసులిచ్చి తనను మానసిక ఒత్తిడీలకు, భయాందోళనలకు గురిచేస్తున్నారని వికలాంగ ఉపాధ్యాయుడు బూర శ్రీనివాస్ ఉన్నతాధికారులకు మొర పెట్టుకున్నారు. ఆదివారం హైదర్గూడా లోని ఎన్ ఎస్ ఎస్ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన తన ఆవేదనను వెల్లడించారు. తాను ఆసిఫ్ నగర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో గత మూడేళ్లుగా సెకెండ్ గ్రేడ్ టీచర్ గా పనిచేస్తున్నానని అన్నారు. గత దసరా సెలవుల సందర్భంగా తాను హైదరాబాద్ నగరంలో ఉన్నప్పటికి , విదేశాలకు తాను చెప్పకుండా వెళ్ళాననే నెపంతో విద్యాధికారులు సోకాజ్ నోటీసులు జారీ చేశారని తెలిపారు. వివరణతో కూడిన సమాధానం చెప్పాలని కోరుతూ డీఈఓ గత నెల 24న, ఎంఈఓ ఎండీ ముస్తాఫా 28న ఇచ్చారని తెలిపారు. తాను విదేశాలకు వెళ్ళలేదని ఇద్దరూ అధికారులకు వివరణగా సమాధానం ఇచ్చానన్నారు. అయినప్పటికీ డీఈఓ , ఎంఈఓ తనపై కుట్రపన్ని మళ్లీ ఈ నెల 9న షోకాజ్ నోటీస్ ఇచ్చారని వాపోయారు. కానీ తాను ఆ నోటీసు తీసుకోలేదన్నారు. కక్షతో కుట్రపూరితంగా విద్యాశాఖాధికారులు వికలాంగుడినైన తన గౌరవానికి భంగం కలిగేలా , మానసికంగా వేధిస్తున్నారని చెప్పారు. కనుక వీరిపై విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం గౌడ్ తగు చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# హైదరాబాద్‌లో సమన్విత కృత్రిమ మేధస్సు పరిశోధనా ప్రయోగశాలల ఫౌండేషన్ ప్రారంభం

## సమాజం కోసం బాధ్యతాయుత అభివృద్ధి, ఆవిష్కరణలకు ప్రోత్సాహం




హైదరాబాద్, 10 నవంబర్ 2024: హైదరాబాద్లోని –హబ్లో సమన్విత కృాఎత్రిమ మేధస్సు పరిశోధనా ప్రయోగశాలల ఫౌండేషన్ () ప్రారంభం అయ్యింది. ఈ కార్యక్రమంలో ఇండస్ట్రీ, విద్యా రంగ మరియు ప్రభుత్వ ప్రతినిధులు భారత్లో రంగ పరిసరాలను చర్చించారు. సమాజం కోసం బాధ్యతాయుత అభివృాఎద్ధిని ప్రోత్సహించడానికి, విద్యా రంగం, పరిశ్రమ మరియు ప్రభుత్వ మధ్య సమన్వయాన్ని కుదుర్చుకోవడమే యొక్క దృాఎష్టి. కార్యక్రమం కొలబెర్రీ ప్రైవేట్ మిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రామమోహన్ మనమసా పరిచయ ప్రసంగంతో ప్రారంభమైంది, ఇందులో యొక్క లక్ష్యాలను వివరించారు. తర్వాత, కొలబెర్రీఇంక్, యొక్క ఫౌండర్ మరియు రామ్ కాటామరాజా ప్రపంచ పరిశోధన పరిసరాలు మరియు భారత్లో యొక్క అవసరంపై ప్రాముఖ్య ప్రసంగం ఇచ్చారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (), పరిశ్రమల విభాగం శ్రీ జయేష్ రంజన్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. హైదరాబాద్ను ప్రతిభ మరియు పరిశ్రమల గ్లోబల్ కేంద్రంగా మార్చడంలో తెలంగాణ ప్రభుత్వ కట్టుబాటుపై ఆయన ప్రసంగించారు. ప్రధాన భాగంగా 2030: పరిశ్రమ మరియు సమాజంలో కృాఎత్రిమ మేధస్సు భవిష్యత్తు అనే అంశంపై ప్యానల్ చర్చ నిర్వహించారు. ఈ చర్చను ఎలాంకో డైరెక్టర్ రియు క్లినికల్ డెవలప్మెంట్ నిపుణుడు డాక్టర్ సురాజ్ బన్సాలి సమన్వయం చేశారు. ఈ ప్యానల్ భవిష్యత్తు, వైవిధ్య పూరిత ఆవిష్కరణలు, నైతిక సవాళ్లు మరియు ప్రత్యేక పరిశ్రమల దరఖాస్తులపై చర్చించింది. **ప్యానెల్లోపాల్గొన్నప్రముఖులు:** – నీల గోగ్టె గారు, గురు మరియు ఇంజినీరింగ్ కాలేజీల చైర్మన్ – డాక్టర్. రత్నాకర్, ఫాబా సెక్రటరీ జనరల్, ఇన్ఫోమైండ్స్లోఫ్లెస్సెస్ప్రెసిడెంట్ – డాక్టర్ దునిశాల్, వైస్ ప్రెసిడెంట్, అగ్రి ఇన్నోవేషన్స్ వన్వెల్త్, సస్టైనబిలిటీఇన్నోవేషన్సెంటర్ (), నాలెడ్జ్వర్క్ – రామ్ కాటామరాజా, కొలబెర్రీఇంక్, యొక్కఫౌండర్మరియు ఈచర్చ యొక్క ప్రాముఖ్యంతో పాటు రంగంలో ప్రతిభ అభివృాఎద్ధిని వేగవంతం చేయడం, ఓపెన్ ర్సురిశోధనకు ప్రోత్సాహం ఇవ్వడం మరియు , , , వరంగల్ మరియు వంటి విద్యా సంస్థలతో భాగస్వామ్యాన్ని పెంచడం వంటి లక్ష్యాలను అందించింది. **యొక్క తదుపరి చర్యలు.....** బాధ్యతాయుత ఆవిష్కరణకు తన కట్టుబాటుగా, కొన్ని ప్రాధాన్యత గల వ్యూహాత్మక కార్యక్రమాలను చేపట్టింది:– తెలంగాణ ప్రభుత్వంతో సహకారం: హైదరాబాద్ ఎకో సిస్టమ్ లోపేతానికి , ప్రభుత్వంతో ఆవిష్కరణ మరియు పరిశోధన చర్యల్లో కలిసి పనిచేస్తుంది.– విద్యా భాగస్వామ్యాలు: అగ్ర విద్యా సంస్థలతో కలిసి కృాఎత్రిమ మేధస్సు పరిశోధన మరియు ప్రతిభ అభివృాఎద్ధి కోసం అన్వేషిస్తుంది.– పరిశోధకుల డేటాబేస్: స్థానిక మరియు అంతర్జాతీయ పరిశోధకుల డేటాబేస్ను స్థాఎపించడం ద్వారా జ్ఞానాన్ని పంచుకునే విధానాలను చేపడుతుంది. – ఓపెన్సోర్స్ ప్రాజెక్టులకు ప్రోత్సాహం: సమాజంలో పారదర్శకత మరియు భాగస్వామ్యానికి ఓపెన్సోర్స్ పరిశోధనకు మద్దతు ఇస్తుంది ప్రతిభ




అభివృాఎద్ధి పరిశ్రమ మరియు విద్యా భాగస్వామ్యాల ద్వారా నైపుణ్యం గల సిబ్బందిని అభివృాఎద్ధి చేయడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది. సమన్విత కృాఎత్రిమ మేధస్సు పరిశోధన ప్రయోగశాలల ఫౌండేషన్ () భారతదేశంలో కృాఎత్రిమ మేధస్సు పరిశోధన అభివృాఎద్ధికి కట్టుబడి ఉంది. ఇది బాధ్యతాయుత అభివృాఎద్ధి, ప్రతిభ అభివృాఎద్ధి మరియు సమాజంపై ప్రభావాన్ని ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకొని, రంగంలో ఉన్నత స్థానంలో నిలుస్తుంది. ఈ కార్యక్రమం ప్రశ్నలు మరియు సమాధానాల భాగంతో ముగిసింది. భవిష్యత్తుపై మరియు యొక్క పాత్రపై అవగాహన కల్పించడానికి ఈ చర్చ దోహదపడింది.

# శేరిలింగంపల్లి జోన్ పర్యటించిన మానిటరింగ్ అధికారి మయాంక్ మిట్టల్, జెడ్‌సి ఉపేందర్ రెడ్డి



శేరిలింగంపల్లి, మేజర్ : సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వేలో భాగంగా ఆదివారం శేర్లింగంపల్లి జోన్లో వివిధ ప్రాంతాల్లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో కుటుంబాల వారీగా వివరాల సేకరణకు సుపర్వైసర్లు, ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ఎన్యూమరేటర్ బ్లాక్ లలో సర్వే కొనసాగిస్తున్నారు. జోన్ పరిధి లోని నల్లగండ్ల, డోన్స్ కాలనీ, చందానగర్,శాంతినగర్ ప్రాంతాలలో మానిటరింగ్ ఆఫీసర్ మయాంక్ మిట్టల్ ఐఏఎస్ , సర్కిల్ డిప్యూటీ కమీషనర్ పి. మోహన్ రెడ్డి, ముకుంద రెడ్డి ,ఇతర ఆఫీస్ సిబ్బంది పర్యటించారు అలాగే మానిటరింగ్ ఆఫీసర్ మయాంక్ మిట్టల్ , సూపర్వైజర్స్ ఎన్యూమరేటర్ బ్లాక్ లను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్బంగా మానిటరింగ్ ఆఫీసర్ మయాంక్ మిట్టల్ మాట్లాడుతూ.. ఈ కుటుంబ సర్వేలో భాగంగా ప్రతి ఎన్యుమరెటర్ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కులము వివరములు జాగ్రత్తగా మార్గదర్శక పుస్తకంలో సూచించిన ప్రకారం పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని ఆదేశించడం జరిగింది. అనంతరం జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి రోజు సంబధిత నాలుగు వార్డుల ఇంచార్జిలు, సుపర్వైసర్లు పది శాతం ఎన్యూమరేటర్ల నమోదును క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి ఎన్యుమరేటర్లకు తగు మార్గదర్శకత్వం చేయాలని ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు, కాలనీ సంఘాలు మొదలైన వారు సర్వే సిబ్బందికి సహకరించి సమాచారం ఇవ్వాలని జోనల్ కమీషనర్ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు, ముకుంద రెడ్డి , మోహన్ రెడ్డి , ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉష, ఇతర అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

### అతితక్కువ ఖర్చుతో గుండె సంబంధిత వ్యాధులకు

# చికిత్స అందించేందుకు కృషి చేయాలి

## మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్; శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని వివేకానంద నగర్ కాలనీలో బండారు హాస్పిటల్ కార్డియాక్ అండ్ మల్టీ స్పెషాలిటీని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ రంగారావు మాట్లాడుతూ ప్రస్తుతం మానవాళి మనుగడకు ఆహారపు అలవాట్లలో అనేక మార్పులు వచ్చాయని తెలిపారు. అదేవిధంగా గుండె పోటుకు చాలా మంది గురికావడం పెద్దవాళ్ళకే కాకుండా తక్కువ వయస్సు ఉన్న వాళ్ళకి కూడా గుండెకు సంబంధించిన వ్యాధులు సంభవిస్తున్నాయని అన్నారు. ఈ మేరకు బండారు హాస్పిటల్ వారు ఇక్కడ గుండెకు సంబంధించిన డాక్టర్ కావడం వల్ల ఇక్కడ ప్రారంభించినందుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమర్షియల్ కాకుండా పేషెంట్స్ కు వీలైనంత తక్కువ ఖర్చులతో వైద్యసేవలు చేసే విధంగా ఉండాలని కోరారు.



కాప్రా,మేజర్ న్యూస్..గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి ను అదివారం చక్రిపురం కాలనీ అధ్యక్షులు మొగిలి రాఘవరెడ్డి నివాసంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగదేవ్ పూర్ మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు కేశిరెడ్డి రవీందర్ రెడ్డి,చకప్రురం కాలనీ ఉపాధ్యక్షులు సోమగాని అశోక్,టీచర్స్ కాలనీ మాజీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి,పద్రాన కార్యదర్శి రాములుచారి,నాయకులు కనకయ్య తదితరులు పాల్గోన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..తెలంగాణ తెలుగుదేశం పార్టీ మాజీ కార్యదర్శి నీరుకొండ సతీష్ బాబు అధ్వర్యంలో టీఎస్ఐఐసి కాలనీలో అదివారం ఇంటింటికి పార్టీ సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం అడ్ హక్ కమిటీ మెంబర్ గడ్డమీది రాములు యాదవ్,తెలుగు దేశం పార్టీ సినీయర్ నాయకులు వెంకటేశ్వర్ రావు,నాయకులు నాగరాజు,హరీష్ తదితరులు పాల్గోన్నారు.

## కాప్రా డివిజన్‌లో పర్యటించిన ఉప్పల్ ఎమ్మెల్యే



కాప్రా,మేజర్ న్యూస్..కాప్రా డివిజన్ పరిది సాయిబాబానగర్ డబుల్ బెడ్ రూం ఇండ్ల కాలనీలో అదివారం స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మంచి నీటి సరఫరా సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే ను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి తగిన కృాఎషి చేస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్,బంకవెంకటేష్, గౌస్,రహీం తో పాటు కాలనీ వాసులు పాల్గోన్నారు.

# విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆవుల నాగరాజు



హిమాయత్నగర్, మేజర్ న్యూస్ : ప్రభుత్వం విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆవుల నాగరాజు డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు, యూనివర్సిటీలలో మౌళిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం హైదర్ గూడ ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బోధన, బోధనేతర సిబ్బందిని నియమించాలన్నారు. ఉపాధ్యాయల కేటాయింపులలో డిప్యూటేషన్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సంక్షేమ హాస్టళ్లలో పెరిగిన మెస్ చార్జీలను తక్షణం అమలుచేస్తూ నాణ్యమైన భోజనం, మంచినీరు అందించి, ఫుడ్ పాయిజన్ ఘటనలు నివారించాలన్నారు. సంక్షేమ హాస్టళ్లకు, గురుకులాలకు పక్కా బిల్డింగులు నిర్మించాలన్నారు. హాస్టళ్ళలో వార్డెన్ వంట మనుషులు, కాపలాదారు పోస్టులు భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో లెక్చరర్ పోస్టులను భర్తీ చేయడంతో పాటు ఆ కళాశాలల్లో ప్రయోగ శాలలను నిర్మించాలన్నారు. ఐటిఐ, వొకేషనల్ కళాశాలల బలోపేతం చేయాలన్నారు. ప్రభుత్వ వర్సిటీలలో తక్షణమే 1977 ప్రొఫెసర్ల ఖాళీలు భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయాలన్నారు. యూనివర్శిటీలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా హాస్టళ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. పీజీ విద్యార్థులకు నెలకు రూ. 5 వేలు, పీహెచ్డీ విద్యార్థులకు రూ. 10 వేలు స్కాలర్షిప్ మంజూరు చేయాలన్నారు. విశ్వ విద్యాలయాలలో పెంచిన ట్యూషన్ ఫీజులు వెనక్కి తీసుకోవాలన్నారు. పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ నిధులను తక్షణమే విడుదల చేయాలన్నారు. ప్రవేట్ విద్యాసంస్థల ఫీజు దోపిడీ అరికట్టేందుకు ఫీజుల నియంత్రణ చట్టాన్ని చేయాలన్నారు. పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలలో విద్యార్థి సంఘం ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్.రాజశేఖర్, హరీష్, ఆనంద్, విశాల, కుమార్, హేమంత్, సాయికుమార్, లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

# పిల్లల కంటి సంరక్షణపై అవగాహన వాక్

## - వాక్‌ను ప్రారంభించిన సంగీత దర్శకుడు తమన్, నటుడు విశ్వ కార్తికేయ

## - క్యాటరాక్ట్ సమస్యపై అవగాహన అవసరం

హైదరాబాద్, నవంబర్ 2024: పిల్లలలో వచ్చే వివిధ కంటి వ్యాధులపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ అవగాహన వాక్ నిర్వహించింది. ఈ అవగాహన వాక్ ను హైదరాబాద్లోని కల్లం అంజి రెడ్డి క్యాంపస్ దగ్గర సంగీత దర్శకుడు తమన్, నటుడు విశ్వ కార్తికేయ ప్రారంభించారు. ఈకంటి సంరక్షణ అవగాహన వారోత్సవం ఈనెల 7న ప్రారంభమైంది. 14వ తేదీ వరకు జరగనుంది. ఈ సంవత్సరం థీమ్ 'చైల్డ్ హుడ్ క్యాటరాక్ట్'. ఈ సందర్భంగాతమన్









మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగం కావడం ఆనందంగా ఉందన్నారు. 'తక్షణం గుర్తించండి, త్వరగా చర్య తీసుకోండి, పిల్లలు స్పష్టంగా చూడటానికి అవసరమైన చర్యలు తీసుకోండి' అని తల్లిదండ్రులకు సూచించారు. జీవితంలో ఎదగడం కంటే సమాజానికి మనం ఏం ఇవ్వగలమో? ఆలోచించి.. బాధ్యతతో ముందుకు సాగడం ముఖ్యమన్నారు. పిల్లల కన్నులో తెల్లటి బిందువు కనిపిస్తే జాగ్రత్త వహించాలన్నారు. ఫొటో తీసేటప్పుడు పిల్లల కన్నులో తెల్లటి బిందువు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వైద్యలను సంప్రదించాలన్నారు. ఆలస్యం చేస్తే చూపు కోల్పోయే ప్రమాదం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా నటుడు విశ్వ కార్తికేయ మాట్లాడుతూ పెద్దవారు ఈ క్యాటరాక్ట్ సమస్యపై అవగాహన కలిగి ఉన్నారన్నారు. ఆరు నుంచి ఎనిమిది సంవత్సరాల వయస్సులో ఉన్న పిల్లలకు ఈ సమస్య వచ్చే అవకాశం ఉందన్నారు. పిల్లలు మన దేశ భవిష్యత్తుకు ఎంతో అవసరమన్నారు. అందువల్ల, వాళ్లు ఆరోగ్యంగా ఉండేలా చూడడం మన బాధ్యత అన్నారు. పిల్లలలో ఈ సమస్య ఉంటే వెంటనే నేత్ర వైద్యులను సంప్రదించడం అత్యవసరన్నారు. ఈ సందర్భంగా ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ చైల్డ్ సైట్ ఇనిస్టిట్యూట్ హెడ్ డాక్టర్ రమేష్ కేకున్నయ మాట్లాడుతూ రోగాన్ని ఏ దశలో గుర్తిస్తామో? దానికి అనుగుణంగా ఫలితాలు వస్తాయన్నారు. ముందుగా గుర్తించడం, తగిన చికిత్స ఇప్పించడం తప్పనిసరన్నారు. పిల్లలలో ఈ క్యాటరాక్ట్ సమస్యకు చికిత్స లేకుండా వదిలేస్తే, చూపు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఈ సమస్య కేవలం చూపుది మాత్రమే కాదని, పిల్లల జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుందని తెలిపారు. పిల్లలు భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ సందర్భంగా ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ ప్రశాంత్ గార్గ్ మాట్లాడుతూ ఈ సమస్యను ముందుగా గుర్తిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. ఇది ప్రత్యేకంగా పిల్లల క్యాటరాక్ట్ విషయంలో చాలా అవసరమన్నారు. పిల్లలలో స్పష్టమైన చూపు లేకపోతే, మెదడు అభివృద్ధి కూడా దెబ్బతింటుందన్నారు. ఆరోగ్య రక్షకులుగా.. సమాజం ఆరోగ్యంగా ఉండేలా చూడడం మన బాధ్యత అన్నారు. సమాజం విద్యావంతం అయితే, మెరుగైన ఆరోగ్యం ఉంటుందన్నారు. బలహీనపరిచే వ్యాధులపై అవగాహన అవసరమన్నారు. అలాంటి వ్యాధి ఎవరికైనా ఉన్నట్లు గుర్తిస్తే, వాళ్లను అప్రమత్తం చేయాలన్నారు. ఈ వాక్లో మూడు వందలకు పైగా పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ (ఎల్వీపీఈఐ) గురించి..** ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ 1987లో స్థాపించబడింది. అందరికీ అందుబా టులో అద్భుతమైన, సమాన దృా ఎష్టి సంరక్షణ వ్యవస్థను అందించడమే లక్ష్యంగా పని చేస్తుంది. ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) వద్ద అంధత్వ నివారణ కోసం సహకార కేంద్రంగా పని చేస్తుంది. ఈ లక్ష్య సాధనలో భాగంగా వైద్యులు, శాస్త్రవేత్తలు పరిశోధనలో అగ్రస్థానంలో ఉన్నారు. ఐదు స్థాయిల 'ఐ హెల్త్ పిరమిడ్ మోడల్ ద్వారా ఇప్పటివరకు 3 కోట్ల 68 లక్షల మందికి పైగా సేవలు అందించారు. వీటిలో 50 శాతానికి పైగా ఉచితంగా అందించబడ్డాయి. కష్టతరమైన చికిత్స అవసరం ఉన్నప్పటికీ ఎటువంటి ఖర్చు లేకుండా అందించబడ్డాయి.




# ఔషధ మొక్కలతో ఆరోగ్యం

## జాగృతి ఔషధ మొక్కల పంపిణీలో వక్తలు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃజాగృతి అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో వనస్థలిపురం మొదటి ముద్ద వద్ద ఆదివారం ఉసిరి, తులసి, మారేడు, రణపాల తదితర 9 రకాల ఔషద, పూల మొక్కలు హెచ్.యం.డి.ఎ వారి సహకారంతో కార్తీక క్షీరాబ్ది ద్వాదశి సందర్భంగా పంపిణీ చేశారు. వనస్థలిపురం డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రాజేష్, ఎస్.ఐ ప్రభాకర్, జిహెచ్ఎమ్‌సి స్వచ్ఛ్ భారత్ ప్రాజెక్ట్ ఆఫీసర్ యశస్రి, వనస్థలిపురం అసిస్టెంట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ నగేష్, కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు పెంటపాటి కృష్ణాదిశేషు, ప్రముఖ వైద్యులు నవీన్ గుప్తాలు అతిథులుగా హాజరై పంపిణీ మొక్కలు చేశారు. కార్తీక మాసంలో ఉసిరిని పూజించడం వలన, ఉసిరి చెట్టు కింద వన బోజనాలు చేయడం, ఉసిరిని తినడం వలన శరీరానికి అవసమైన సి విటమిన్ పుష్కలంగా లభించి చలికాలంలో వచ్చే తరుణ వ్యాధులను నియంత్రించి వ్యాధి నిరోదక శక్తి పెరుగుతుందని, తులసి మొక్క 24 గంటలు ఆక్సీజన్ ను సమృద్ధిగా ఇస్తుందని, తులసిని వాకిట్లో, పెరట్లో పెంచడం వలన ఇంట్లోకి జొరబడే బాక్టీరియా వైరస్‌లను నిలువరిస్తుందని ఈ సందర్భంగా అతిధులు తెలిపారు. మన పూర్వీకులు మనకు పూజల రూపంలో దగ్గరగా ఉండేట్లు పండుగలు రూపొందించారని, మారుతున్న రుతువులకు అనుగుణంగా ఆరోగ్యాన్ని పొందడం కోసం పలు రకాల పండుగలను ప్రకృతి ఆరాధనతో ముడిపెట్టి రూపొందించారని అతిధులు ఉద్ఘాటించారు. కాలుష్యం లేని సమాజం కోసం 15 ఏళ్లుగా అంకిత భావంతో పని చేస్తున్న జాగృతి సేవలు అభినందనీయమన్నారు. అలుపెరుగని ఈప్రయత్నాన్ని తాను ప్రత్యక్షంగా చూశానని జాగృతి సంస్థ తమ సేవలను విస్తృతం చేసేందుకు ప్రభుత్వ సహకారం కోసం తగిన నివేదికను అధికారికంగా ప్రభుత్వానికి పంపిస్తామని యశస్రి తెలిపారు. జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస సభాధ్యక్షతన జరిగిన ఈ పంపిణీ కార్యక్రమంలో శ్రీ రంగనాద్, ఆల్ ఈజ్ వెల్ ఫౌండేషన్, లయన్స్ క్లబ్, వాసవి క్లబ్ వనస్థలిపురం అధ్యక్షులు నందకిషోర్, విట్టా ధూరయ్య, అచ్యుతరావు, నంబూరు తాతయ్య, కోటేశ్వర్‌రావు, శ్రీనివాసులు, పద్మజ, గుద్దేటి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

### ఆండాల్ నగర్ లో ఆర్ సీసీ పైప్ లైన్ పనులు ప్రారంభం

#### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి, మా కృతజ్ఞతలు : వంశీముదిరాజ్



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని ఆండాల్ నగర్ లో ఆదివారం ఆర్ సీసీ పైప్ లైన్ పనులు ప్రారంభమైనాయి. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాలతో ఈ పనులను బిఆర్ఎస్ సీనియర్ నేత గద్వాల్ వంశీ ముదిరాజ్ స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ కాలనీలో ఆర్ సీసీ పైప్ లైన్ ఏర్పాటు చేసి డ్రైనేజీ సమస్య పరిష్కారించాలని కోరుతూ గతంలో తాము అందరం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించినట్లు చెప్పారు.ఎమ్మెల్యే చొరవతో ఈ కాలనీలో రెండు అడుగుల ఆర్.సి.సి పైపై లైన్ నిర్మాణ పనులు ప్రారంభం కావడం పట్ల స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని,ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వంశీ ముదిరాజ్ కృాఎతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఏమైనా సమస్యలుంటే తన దృా ఎష్టికి తీసుకొస్తే ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహకారంతో పరిష్కరిస్తామని ఆయన చెప్పారు. ప్రజల సాధక బాధలు తెలుసుకుని వాటిని పరిష్కరించే ఎమ్మెల్యే ఉండడం మల్కాజిగిరి ప్రజల అదృాఎష్టమని అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చందాబాగ్ అధ్యక్షులు దుర్గేశ్, జంగయ్య, ఆండాల్ నగర్ కాలనీ వాసులు సాయికిషోర్, నాగరాజ్ గౌడ్, రాజేష్,పద్రీప్, రామచర్య శర్మ తదితరులు పాల్గొన్నారు

# శరవేగంగా ధాన్యం కొనుగోళ్లు



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియ శరవేగంగా జరుగుతోందని కలెక్టర్ రాహుల్. రాజ్ తెలిపారు.ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా నర్సాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ కు సంబంధించి జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 18వేల 700 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేశామని వెల్లడించారు. ఇప్పటివరకు ఎంత పరిమాణంలో ధాన్యం సేకరణ జరిగింది, ఎన్ని టాబ్ ఎంట్రీలు పూర్తయ్యాయి, గన్నీ బస్తాలు, లారీల కొరత ఏమైనా ఉందా అని కేంద్రాల నిర్వాహకులను ప్రశ్నించగా, ఎలాంటి సమస్యలు లేవని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, ప్రతి రోజు ఒక్కో కేంద్రం నుండి కనీసం నాలుగు నుండి ఐదు లారీల లోడ్ ల చొప్పున ధాన్యం నిల్వలు రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ సూచించారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని, సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట లారీలలో లోడ్ చేయించి రైస్ మిల్లులకు పంపించాలన్నారు. అకాల వర్షాలు వంటివి లేకుండా వాతావరణం పూర్తిస్థాయిలో అనుకూలంగా ఉన్నందున ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ధాన్యం సేకరణకు సంబంధించి గన్నీ బ్యాగులు, లారీల కొరత వంటి ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తేవాలని అధికారులకు సూచించారు. , జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత సీజన్ లో సన్నరకం, దొడ్డురకం వరి ధాన్యం సేకరణకై వేర్వేరుగా మొత్తం 490 వరకు కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులో ఉంచామని కలెక్టర్ వివరించారు. ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కలిపిస్తూ, పకడ్బందీ పర్యవేక్షణ జరుపుతున్నామని అన్నారు. నిబంధనలకు అనుగుణంగా 48 గంటల్లోపు రైతులకు బిల్లుల చెల్లింపులు జరిగేలా వెంటదివెంట ఓపీఎంఎస్ లో డాటా ఎంట్రీ చేయిస్తున్నామని తెలిపారు. రైతులకు సన్న ధాన్యానికి సంబంధించి కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ. 2320 ముందుగా చెల్లించడం జరుగుతుందని, అనంతరం రూ. 500 బోనస్ ను కూడా ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట తాసిల్దార్ శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ సంబంధిత ఫ్యాక్స్ కొనుగోలు కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# పిల్లలతో చెరువులో దూకి తండ్రి ఆత్మహత్య

సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట పట్టణంలోని స్థానిక చింతల్ చెరువులో ముగ్గురు ఆత్మహత్య చేసుకున్న సంఘటన తీవ్ర కలకలం సృష్టించింది.సంఘటనా స్థలానికి చేరుకొని గజ ఈతగాళ్లతో మృతదేహాలను వెలికి తీయించారు. సిద్దిపేట పట్టణ టూ టౌన్ సిఐ ఉపేందర్.చనిపోయిన వ్యక్తి తేలు సత్యం యొక్క భార్య తేలు శిరీష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు ఏసిపి మధు. పట్టణంలోని స్థానిక నెహ్రూ పార్కు పరిధిలో నివసించే తేలు సత్యం 48,సత్యం పిల్లలిద్దరి తేలు అద్వేష్ నంద




08,తేలు త్రివన్న హాసిని 06ల ఆత్మహత్యకు వెనుక ఉన్న కారణాలు ఏసిపి మధు వెల్లడిస్తూ మృతుడు తేలు సత్యంకు ఒక సోదరుడు శ్రీనివాస్ ఉన్నాడని తన సోదరుడి యొక్క చదువు బాధ్యతలు కూడా సత్యం చూసుకున్నాడని ఈ మధ్యకాలంలో సత్యం యొక్క ఆరోగ్యం క్షీణించడంతో తనకు ఆర్థిక అవసరాల



నిమిత్తం తన తమ్ముడి నుండి తనకు రావాల్సిన డబ్బు గురించి తమ్ముడి ఇంటికి వెళ్లి అడిగితే ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకపోగా తనను మనుషులను పెట్టి మరి హత్య చేయిస్తానని హెచ్చరించాడని ఆ మాటలతో మానసిక క్షోభకు గురైన సత్యం మనోవేదనతో నిద్రాహారాలు కూడా మానేశాడని శనివారం రాత్రి తన ఇద్దరు పిల్లలను తీసుకొని బయటకు వెళ్లాడని తిరిగి రాకపోయేసరికి కుటుంబ సభ్యులు అనుమానంతో గాలింపు చర్యలు చేపట్టారని ఆదివారం ఉదయం సమయంలో చింతల చెరువు ప్రాంతంలో సత్యం యొక్క బైక్ మొబైల్ ఫోన్ సత్యం భార్య శిరీషకు కనబడిందని తెలిపారు.ఆ ఫోన్లో తన ఆత్మహత్యకు గల కారణాలు కూడా వీడియో రూపంలో చిత్రీకరించాడని తేలు శిరీష తన మరిది తేలు శ్రీనివాస్ పై కేసు నమోదు చేయించారని తెలిపారు.

# ఉద్యోగరీత్యా సౌమ్యుడు,కృషీవలుడు కెమ్మసారం ఎల్లయ్య

సిద్దిపేట:మేజర్ న్యూస్: కెమ్మసారం ఎల్లయ్య ఉద్యోగరీత్యా సౌమ్యుడు,కృషీవలుడని సిద్దిపేట ఏకలవ్య ఎరుకల ఉద్యోగ సంక్షేమ సంఘం అధ్యక్షులు,రిటైర్డ్ డిపిఓ కెమ్మసారం పోచయ్య అన్నారు.ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సిద్దిపేట ఏకలవ్య ఎరుకల ఉద్యోగ సంక్షేమ సంఘం కార్యాలయ సమావేశ మందిరంలో ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన టిజిఎస్ ఆర్టిసి ఉద్యోగి ఎల్లయ్య,రాజమణి దంపతులను ఘనంగా సత్కరించారు హైదరాబాద్ జాయింట్ కలెక్టర్ ఎన్.వై.గిరి, ఈఈడబ్ల్యూఎస్ ప్రధాన కార్యదర్శి దేవర కనకయ్యలు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిజిఎస్ ఆర్టిసి సంస్థలో సుదీర్ఘంగా ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా క్రమశిక్షణతో ఉద్యోగ బాధ్యతను నిర్వర్తించిన వ్యక్తి కెమ్మసారం ఎల్లయ్య అని అన్నారు.ఎల్లయ్య ఆర్టీసీలో ఒకే బస్ డిపోలో 30 సంవత్సరాలు పనిచేసి సంస్థకు ఆక్యుపెన్సిని పెంచి ఐదుసార్లు ఉత్తమ డ్రైవర్ గా గుర్తింపు పొందడం అభినందనీయమన్నారు. డ్రైవర్ అంటే రోడ్డుపై క్షణం కూడా కన్నార్పకుండా 360 డిగ్రీల కోణంలో నిఘా ఉంచి ప్రయాణికులను సురక్షితంగా గమ్య స్థానాలకు చేర్చే ఉద్యోగమని అలాంటి ఉద్యోగంలో తాను 60 సంవత్సరాల వయసులో కూడా ఎలాంటి తప్పిదాలు చేయకుండా ఉద్యోగ విరమణ చేయడం గొప్ప విశేషమని అభినందించారు.గతంలో ఎల్లయ్య చేసిన మంచి పనులను,వారి ద్వారా



సహాయాన్ని పొందిన వారు కొందరు తమ తమ జ్ఞాపకాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సిఎస్టియుఎస్ ప్రధాన కార్యదర్శి కెమ్మసారం రవీందర్,విద్యుత్ శాఖ ఏఈలు కెమ్మసారం కనకయ్య, మల్లేశం,ప్రభుత్వ ఉపాధ్యాయులు దేవర మల్లయ్య, ఏకలవ్య ఎరుకల ఉద్యోగ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు కెమ్మసారం నర్సింలు, కెమ్మసారం యాదగిరి,కెమ్మసారం రవి,సిద్దిపేట ఏకలవ్య ఎరుకల సంఘం అధ్యక్షులు కెమ్మసారం రాజేష్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

# వైద్యం వికటించి వివాహిత మృతి



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం లోని పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన చిట్యాల సునంద కిషన్ దంపతులకు కూతురు సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండలం బాచేపల్లి గ్రామానికి చెందిన వ్యక్తికి ఇచ్చి వివాహం చేశారు మాధవి (30) అనారోగ్యంతో ఇటీవల కాలంలో మల్లారెడ్డి హాస్పిటల్ లో చేరింది వైద్యం వికరించడంతో మాధవి మృతి చెందింది గ్రామస్తులు కుటుంబీకులు గ్రామాల్లో విషాద ఛాయలు నెలకొన్నాయి

### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన తాసిల్దార్



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కమలాపూర్ రామోజీ పల్లి.. వీరోజు పల్లి.. గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం పేట తాసిల్దార్ గ్రేసీ బాయ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.. రైతులు తీసుకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసేలా కొనుగోలు కేంద్రం అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.. ఆమె వెంట తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు..

### రాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కుల గణన కార్యక్రమంలో ఎంపీడీవో ఎంఎం షరీఫ్ మరియు నాయకులు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాది, రాజకీయ, కుల గణన కార్యక్రమాన్ని ఆదివారం నాడు రాయిపల్లి గ్రామంలో ప్రారంభించారు, కుల గణనకు సంబంధించిన స్టిక్కర్లను ఇంటి డోర్లకు అతికించిన రాయికోడ్ మండల ఎంపీడీవో ఎంఎం షరీఫ్ మరియు నాయకులు , రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎంపిడిఓ షరీఫ్ మరియు నాయకులు మాట్లాడుతూ సర్వే నిర్వహిస్తున్న అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం ఎం షరీఫ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ శ్రీనివాస్ పటేల్, పంచాయతీ కార్యదర్శి రేఖ, ఉపాధ్యాయులు సురేష్ మరియు గ్రామస్తులు సాయిలు సంగయ్య కుమ్మరి సంగయ్య బోయిన సంగయ్య కుమ్మరి సంగయ్య పాత నరసింహులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# యాదవుల ఐక్యతకు సదర్ ఉత్సవాలు ప్రతీక

## సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్మల గోవర్ధన్ రెడ్డి



గుమ్మడిదల మేజర్ న్యూస్:యాదవుల ఐక్యతకు సదర్ ఉత్సవాలు ప్రతీకగా నిలుస్తాయని సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి గుమ్మడిదల మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సదర్ ఉత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులతో కలిసి శ్రీకృష్ణుడి చిత్రపటం ముందు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... యాదవుల ఐక్యతకు సదర్ ఉత్సవాలు నిదర్శనంగా నిలుస్తాయన్నారు. ప్రతి ఏటా సదర్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.గ్రామంలో ఊరేగింపుగా నిర్వహించిన దున్నపోతుల విన్యాసాలను వీక్షించారు.ఉత్సవాలతో గ్రామంలో సందడి నెలకొంది. దున్నపోతుల విన్యాసాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు నిర్వాహకులు గ్రామస్తులు పాల్గొన్నారు.